

## బి.సి. అజండా 2011-2014

# బి.సి. స్పెషల్ ప్లాన్ - సమగ్ర అభివృద్ధి

### వివిద రంగాల నిపుణుల - బిసి సంఘాల నాయకుల సమిష్టి రౌండ్ టేబుల్ సమావేశం

**తేది: 10-09-2011 శనివారం ఉదయం 10-00 గం.లకు**
**(ఓ.యు. లైబ్రరీ) ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.**

హైదరాబాద్ జూబ్లీహాల్‌లో 28 ఆగస్టున జరిగిన బి.సి. మేధావుల, బి.సి. ప్రజా సంఘాల, వివిద రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య బి.సి. నాయకుల సంయుక్త సమావేశంలో మొదటిసారిగా బి.సి.ల సమగ్ర అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తీర్మానించింది. వాస్తవానికి కేంద్రంలో కాక కలేల్కర్, మండల్ కమిషన్లు రాష్ట్రంలో మురళీధర్‌రావు కమీషన్ బి.సి. అభివృద్ధి ప్రణాళిక, బడ్జెట్ కేటాయింపుల గురించి ప్రత్యేక సిఫారసులను చేసింది. కాని కేంద్రంలో - రాష్ట్రంలో ప్రభుత్వాలు ఆ సిఫారసులను ప్రక్కన పెట్టి ఎన్నో ఉద్యమాల తర్వాత కేవలం 'రిజర్వేషన్' ప్రతిపాదనను మాత్రమే అంగీకరించి బి.సి.ల అభివృద్ధికి సంబంధించిన అనేక సిఫారసులను 'చెత్తబుట్ట'లో వేయడం జరిగింది.

స్వాతంత్రం వచ్చాక గడిచిన 64 సంవత్సరాల్లో సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగ ఏర్పాటు ద్వారా బలహీన వర్గాలకు రక్షణలు, ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మార్పు అజండాలు, ప్రణాళికలు, సంక్షేమం, అభివృద్ధి నమూనాలు, విధానాలు, కార్యక్రమాలు, బడ్జెట్ కేటాయింపులు, లక్షల కోట్ల పెట్టుబడులు, పెరిగిన వ్యయం, అనేక రంగాల్లో వచ్చిన సాంకేతిక మార్పులు - విద్య-విజ్ఞానం, సమాచార విప్లవం - మౌలిక సదుపాయాలు, అనేక అభివృద్ధి వ్యవస్థల కార్యకలాపాలు, ఎగుమతులు-దిగుమతులు, మార్కెట్లు, పౌర సదుపాయాలు, ఇలా అనేక అంశాల ద్వారా జరిగిన అభివృద్ధి ప్రభావం - వాటి ఫలితాలు బి.సి. కులాల్లోని 'ఎ' గ్రూపు కులాలైన సంచార, విముక్తి జాతులకు కానీ, 'బి' గ్రూపుల్లోని ఉత్పత్తి-సేవా కులాలకి గాని, 'సి', 'ఇ' గ్రూపుల్లోని ప్రత్యేక నేపద్యం కలిగిన మైనారిటీ కులాలకు గాని అసలేమాత్రం అందలేదు. పైగా 'అభివృద్ధి' వారి 'విధ్వంసానికి' దారి తీసింది. ఉత్పత్తి-సేవాకులాలు తమ ఉపాది కోల్పోయాయి, సంచార విముక్తి జాతులు యాచకులుగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది. కుటుంబాల విచ్చిన్నం, వలసలు, ఆత్మహత్యలు, ఆకలి చావులతో 'అభివృద్ధి విధ్వంసం' నిరంతరంగా కొనసాగింది. ప్రభుత్వాలు చేపట్టిన కంటి తుడుపుచర్యలు అత్యాయిక చర్యలుగా కూడా కొనసాగలేదు. కేంద్ర-రాష్ట్ర బడ్జెట్‌లలో బి.సి.ల అభివృద్ధికి అసలు కేటాయింపులే లేవు. అనేక ఉద్యమాల నేపద్యంలో ప్రభుత్వం అంగీకరించిన స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్ళకు సంబంధించిన కేటాయింపుల విషయంలో కూడా రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో అంచనాలకు సరిపడే కేటాయింపులు లేవు- అలా బి.సి.లు అన్ని విధాల నిరంతర అన్యాయానికి గురవుతున్నారు. ఈ నేపద్యంలో దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు, సామాజిక న్యాయం, సాధికారత, అధికారంలో సంపూర్ణ భాగస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలు - ప్రాతినిధ్యం, కులదోపిడీ నిర్మూలన, బి.సి. సంఘాల మధ్య ఐఖ్యత-రాజ్యాధికార సాధన క్రమనిర్దేశన వంటి అనేక అంశాల్లో మన అవగాహన విస్తృతంగా పెంపొందించుకోవాలి ఆ దిశగా బి.సి. సంఘాలు బి.సి.లను ముందుకు నడిపించాలి.

అయితే ఈ మొత్తం ప్రక్రియల్లో బి.సి. సంఘాలు, విడివిడికుల సంఘాలు, 'స్పెషల్ ప్లాన్'పై 'కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని అమలుపరుచటానికి తమ విడివిడి కుల చైతన్యాన్ని బి.సి. కుల చైతన్యంగా రూపొందించుకొని ఒక్కరికి అందరూ అందరికి ఒక్కరూ 'ప్రతి కులం ప్రతీ స్థాయిలో అధికారాన్ని, అభివృద్ధిని జనాబా దామాషా ప్రకారం సాధించుకోవాలి, అన్న నినాదాలతో తమలో ఉన్న చైతన్య శక్తులను సమీకరించుకోవాలి, నాయకత్వ గుణాలను మెరుగుపర్చుకోవాలి. సమాచారాన్ని, విషయ అవగాహనను పెంచుకోవాలి. చదువుకున్న యువకులు, ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐఖ్య ఉద్యమాలను నిర్వహించాలి. అందుకే ఈ సమావేశాలు అంచెలంచెలుగా ఉపయోగపడాలి. ఆత్మ స్థైర్యంతో, ఐఖ్య పోరాటాల ద్వారా రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొని తమ వెనుకబాటుతనాన్ని ప్రారదోలాలి. చర్చల ద్వారా నిరంతర ఆచరణ ప్రణాళిక రూపొందించటానికి రాష్ట్ర వ్యాప్తంగా మేధావుల బి.సి. ప్రజాసంఘాల సంయుక్త సమావేశాల - నిర్వహణలో భాగంగా ది. 10-09-11 న రెండవ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశం పిలుపునందుకున్న అందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం-

**నిర్వాహకులు :** మహాత్మ జోతీరావుపూలే అకాడమి ఆఫ్ బ్యాక్‌వర్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ **(ABCDE)** బిసీ మేధావుల ఫోరం; రాయ్స్ అండ్ రాయ్స్; బిసీ టైమ్స్; బిసీ విద్యార్థి వేదిక; బిసీ కులాల సమాఖ్య; బిసీ కులాల ఐఖ్య వేదిక; బిసీ మహాజన వేదిక; బిసి మిత్రులు; తెలంగాణ బిసీ ఫోరం; కాకతీయ యూనివర్సిటీ బిసీ టీచర్స్ అసోసియేషన్, కెయు బిసీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అనేక ఇతర బిసీ ఉద్యోగ, కుల సంఘాల సౌజన్యంతో...

**సమావేశాన్ని ప్రతిపాదించి ఆహ్వానించువారు :** ప్రొ॥ కె. మురళీమనోహర్, 9849550403; ప్రొ॥ కంచె అయిలయ్య, 9704444692; ప్రొ॥ పి.యల్. విశ్వేశ్వరరావు, ప్రొ॥ యస్. సింహాద్రి, ప్రొ॥ ఐ. తిరుమలి, ప్రొ॥ కె. బొబ్బిలి, పొ॥ జి. సుధాకర్, ప్రొ॥ పి. నరేంద్రబాబు, ప్రొ॥ టి. రమేశ్, ప్రొ॥ డి. రవీందర్.